

2లో

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిఐఐసి చైర్మన్ జంకె

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 18 ఆదివారం సంపుటి : 28 సంచిక : 37

# అన్నా కు బ్రహ్మారథం పట్టిన ప్రజలు




- ప్రజలకు సేవ చేయడమే నా ముఖ్య లక్ష్యం
- రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీ గెలుపు కు కృషి చేయాలి

అగ్ని న్యూస్, తర్లుపాడు: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రం తర్లుపాడు లో ఏర్పాటు చేసిన వైసీపీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. ముందుగా తర్లుపాడు లో వెలసిన శ్రీరుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకముందు తన తల్లిదండ్రులమీద ప్రేమతో అన్నా సుబ్బరంగయ్య, ధనలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడం జరిగిందన్నారు. మార్కాపురం ప్రజలకు, పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం, అంబులెన్సు సౌకర్యం, సోదర భావం తో ముస్లిం లకు ఇఫ్తార్ విందు, నీటి ట్యాంకర్ లను, పేదలకు దుస్తులు పంపిణీ చేయడం వంటివి చేశానన్నారు. రాజకీయాల కోసం ఇవన్నీ చేయలేదన్నారు. పేదలకు సేవ చేయడమే లక్ష్యం గా చేయడం జరిగిందన్నారు. మా రాజకీయ గురువు కేపీ.కొండారెడ్డి ఆలోచనలతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 2009 వ సంవత్సరంలో మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులతో గిద్దలూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందడం జరిగిందని, అనంతరం 2014 లో టీడీపీ నుండి పోటీచేసి ఓడిపోయినప్పటికి బాధపడలేదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ లో భాగంగా పార్టీ మారిన వారిపై పోరాటం

2లో



## తెలుగు దేశం పార్టీ లో చేరిన వైసీపీ కుటుంబాలు



2లో

## ప్రజా సేవలోనే ఉంటా

- ఎమ్మెల్యే కేపీ



అగ్నిన్యూస్,గిద్దలూరు:గిద్దలూరు నియోజకవర్గ ప్రజా సేవలోనే ఉంటానని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక యంపిడిఓ కార్యాలయంలో మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటానని, అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైసీపీ నాయకుడు

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

18 ఆదివారం,ఫిబ్రవరి 2024

## ప్రాంతీయ వైద్యశాల ప్రారంభానికి

# ఎమ్మెల్యే అన్నాకు ఆహ్వానం



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో నూతనముగా నిర్మించిన గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సూరి బాబు, పలువురు వైద్యులు ఆహ్వానించారు. మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో వైద్యశాల సూపరింటెండెంట్,పలువురు వైద్యులు ఎమ్మెల్యే అన్నా ను కలిసి నేటి ఉదయం 9 గంటలకు జరిగే వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా ను వైద్యులు సన్మానించారు.

# 4వ వార్డులో

## భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్, పొదిలి: కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి పట్టణం లోని 4వ వార్డ్ లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం నాయకులు కార్యక్రమం చేపట్టారు. అక్రమంగా కేసు లో ఇరికించి చంద్రబాబునాయుడు ను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని అన్నారు . భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎపిఐఐసి చైర్మన్ జంకె

అగ్ని న్యూస్,ఒంగోలు:జిల్లా నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా బదిలీపై వచ్చిన పి పరమేశ్వర్ రెడ్డిని ఒంగోలులో వారి కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ జంకెవెంకట రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ జిల్లా లోని పలు అంశాలపై చర్చించారు.

# అన్నా కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

చేయడం జరిగిందన్నారు. అనంతరం 2019 లో ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ లో చేరి రాష్ట్రము లోనే 82 వేల రెండవ మెజారిటీ గిద్దలూరు నియోజకవర్గం నుండి గెలుపొందడం జరిగిందన్నారు. ఇటీవల అనారోగ్య సమస్యల కారణంగా పోటీలో ఉండటం లేదని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ ముఖ్య మంత్రి జగనన్న నన్ను మార్కాపురం నుండి,సోదరుడు మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని గిద్దలూరు నుండి పోటీ చేయాలనిఆదేశించారన్నారు. వారి ఆదేశాల మేరకు మార్కాపురం నుండి పోటీ చేయడం జరుగుతుందన్నారు. మార్కాపురం ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆశీర్వదించి వైసీపీ గెలుపుకు కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాలు మెరుగుపడేలా ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నా రాంబాబు అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు పట్టించుకోవద్దని.. సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక 'నవరత్నాలతో' పేద, మధ్య తరగతి వర్గాలకు అండగా నిలిచారన్నారు. పేదల కన్నీళ్లు తుడిచి సీఎం జగన్ వారి గుండెల్లో నిలిచారన్నారు. జగనన్న పరిపాలనలో అన్ని వర్గాలు, కులాలు, ప్రతి ఒక్కరికి మంచి జరిగిందన్నారు. నవరత్నాలు పథకాలు కాకుండా పాదయాత్ర లో ప్రజల నుండి తెలుసుకున్నకష్టాలను తెలుసుకొని వాటిని పరిష్కరించారన్నారు.ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్ర పటానికి పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో తర్లుపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ. సూరెడ్డి భూలక్ష్మి ,వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, వేణుగోపాల స్వామి ధర్మకర్త జవ్వాజి జనార్దన్,సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు పుణ్యావతమ్మ కందుల సుజాత,సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు దూదేకుల మస్తాన్,తర్లుపాడు మండలములోని ఎంపీటీసీలు దేవిరెడ్డి రమేష్ రెడ్డి,వన్నెబోయిన అంకమ్మ ,రేగుల సాలమ్మ, తర్లుపాడు మండలములోని సర్పంచ్ లు పల్లెపోగు వరాలు,జాన్ రత్నం, తాటికొండ ఆంజనేయులు ,దర్శాసు ల మీరయ్య ,గాయం శ్రీనివాసరెడ్డి , మండల పార్టీ కన్వీనర్లు కలువ రామాంజనేయరెడ్డి,కొండారెడ్డి, దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి,కోప్షన్ అక్బర్ వలి, జెసియస్ ఇంచార్జ్ లు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ లో చేరిన వైసీపీ కుటుంబాలు

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 8వ వార్డులో 50 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేరాయి.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధ్యమని, వైసిపి పార్టీకీ కనీసం ఓటు అడిగే హక్కు కూడా లేదు అని అన్నారు. ప్రత్యేక జిల్లా తోనే మార్కాపురం సంపూర్ణంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీలోకి వలసలు భవిష్యత్తులో భారీ ఎత్తున కొనసాగుతాయని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీలో చేరిన వారిలో నాగారపు వెంకటేశ్వర్లు, దొడ్డ గోపాల్ రెడ్డి, తొలిచూరి లక్ష్మీనారాయణ, వేంపారు నాగార్జున, చాటారి దిలీప్ కుమార్, చల్ల సురేంద్ర,తొలుచూరు శ్రీనివాసులు, పటాన్ సోహిల్ ఖాన్, గుంటక అశోక్ రెడ్డి,మన్నేం కిరణ్, సయ్యద్ నబీ రసూల్, సయ్యద్ నిజాముద్దీన్, భార్గవ్ రెడ్డి, కందుల మహేశ్వర్ రెడ్డి,ఇంటి రామకృష్ణ,అశోక్ రెడ్డి, సాదుల హర్షవర్ధన్ రెడ్డి,వనం శంకరయ్య, గురుజేపల్లి అశోక్ చారి,ఆర్ చిన్నన్న,కాయకాకుల శ్రీను తదితర 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా సేవలోనే ఉంటా

కడప వంశీధరరెడ్డి ,గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణ రెడ్డి, రాచర్ల వైసీపీ కన్వీనర్ ఎస్ ఆర్ ఐ మురళి వైసీపీ జేసీఎస్ కన్వీనర్ బి ఓబుల్ రావు, గిద్దలూరు మునిస్పాలిటీ జేసీఎస్ కన్వీనర్ ఈశ్వర్, వైసీపీ యువజన అధ్యక్షుడు ఈదుల పాండురంగారెడ్డి, యం పి టి సి పిడుగు శ్రీనివాసరెడ్డి,నరాల లక్ష్మీరెడ్డి,గిద్దలూరు వైసీపీ యువ నాయకులు పేర్మారెడ్డి.నరేంద్ర రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుందురు ను సన్మానించిన చైర్మన్



అగ్ని న్యూస్, గిద్దలూరు: నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త గా నియమితులైన మార్కాపురం శాసన సభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి శనివారము గిద్దలూరు నగర పంచాయితీ కారాలయ మునకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని గిద్దలూర ం నగర పంచాయతీ చైర్మెన్ పాముల వెంకట సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


## ఎమ్మెల్యే కెపి కలిసిన వైసీపీ ప్రజాప్రతినిధులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డిని గోన ఆశీర్వాదం, వారి కుమారుడు, తాటిచర్ల మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు, బాదం గోపాల్ ,వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం గిద్దలవారు లోని ఎమ్మెల్యే నివాసంలో వారు కలిసి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పంతులు మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## ఉయ్యాలవాడ వర్ధంతి సభకు అన్నా కు ఆహ్వానం



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతికోసం అమరత్వం చెందిన రోజు ఫిబ్రవరి 22న విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపం కిషోర్ చిన్నపిల్లల ఆసుపత్రి పక్కన కనివిని ఎరుగని రీతిలో గురువారం మధ్యాహ్నం 2.30 నుండి వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి తర్లుపాడు పర్యటనలో ఉన్న మార్కాపురం వైసీపీ సమన్వయకర్త గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ను శనివారం కలిసి పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందచేశారు. స్పందించిన గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు కార్యక్రమానికి హాజరవనున్నట్లు తెలిపారన్నారు. కార్యక్రమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి , ఏపీ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, కలసపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాయుడోరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆటోనగర్ యూనియన్ సభ్యులకు అండగా ఉంటా

### - మాజీ ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం ఆటోనగర్ యూనియన్ సభ్యులు నా ఆత్మీయ సోదరులని, మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆటోనగర్ యూనియన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేసానని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని గతంలో చంద్రబాబు నాయుడు మార్కాపురంనకు విచ్చేసినప్పుడు మార్కాపురం ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తారని వాగ్దానం చేశారని ఇటీవల కలిసినప్పుడు కూడా మార్కాపురం జిల్లా అంశం ప్రస్తావించారని ప్రత్యేక జిల్లా ఏర్పాటు అయితే మార్కాపురం అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుంది అని కందుల తెలిపారు. బడ్డీ షాపుల నుండి బంగారం షాపుల వరకు ప్రతిదీ అభివృద్ధి చెందుతుందని అదే రకంగా ఆటోమొబైల్ రంగం కూడా అభివృద్ధి చెందుతుందని తద్వారా ఆటోనగర్ అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశారు. మార్కాపురంలో రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, పఠాన్ ఖాన్, పటాన్ ఇబ్రహీం, ఆటోనగర్ యూనియన్ సభ్యులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## క్రిమినల్ కేసులను సామరస్యంగా రాజీ చేయాలి

### - జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ



అగ్ని న్యూస్,మార్కాపురం: క్రిమినల్ కేసులను సామరస్యంగా రాజీ చేయాలని జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ తెలిపారు.మార్చి 9 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారపేట, అర్ధవీడు,కంభం మండలాల్లోని పోలీస్ అధికారులతో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసుల లో ఇరువర్గాల వారితో మాట్లాడి సామరస్యంగా రాజీ చేయవలసిందిగా కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ కు ఏ ఎస్ ఐ హోదా లోకమిటీని నియమించాలని సూచించారు. ఎక్సైజ్ కేసులు కూడా రాజీ చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డి యస్.పి.షేక్.శహబాజ్ అహమ్మద్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బ్యాంక్, రెవిన్యూ,బి.యస్.ఎన్.ల్,అధికారులతో జాతీయ లోక్ అదాలత్ గురించి సమీక్ష నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,గిద్దలూరు: అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యం లో శనివారం వాహనదారులకు నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు వాహనదారులు గాయపడే తీరు దృశ్య రూపంలో వాహనదారులకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనదారులకు సిఐ సోమయ్య సూచించారు.



## పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా

అగ్ని,న్యూస్,మార్కాపురం:పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని, తాలూకా కేంద్రం యూనిట్ గా రాష్ట్ర జేఏసీ గ్రూపు సంస్థల మేరకు అన్ని శాఖల ఉద్యోగులు అన్ని సంఘాల నాయకులు కలసి శనివారం కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. పెండింగ్ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తీర్చాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కు విన్నవించి జేఏసీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు వెంటనే నగదు విడుదల చేయాలని జిపిఎఫ్ రుణాలు వెంటనే విడుదల చేయాలని, సుమారు 68 శాతం బేసిక్ పే మీద డిఏ బకాయిలు రావాల్సి ఉన్నదని ,2022 పే బకాయిలు సిపిఎస్ ఉద్యోగులను రెగ్యులర్ పెన్షన్ స్కీం కింద తీసుకొని రావడం, ఫిట్మెంట్ 12వ నూతన పిఆర్సి ప్రకారం అనౌన్స్ చేసి వీటన్నిటికీ నగదు జీవోలు విడుదల చేయాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ బి వి శ్రీనివాస్ శాస్త్రి, కార్యదర్శి వడ్లమాని శ్రీనివాసు, ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి, రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర, కోశాధికారి రవికిరణ్, ఉపాధ్యక్షులు బాల విజయ కుమారి,కాకి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నుండి జాయింట్ సెక్రెటరీ మహిళా విభాగం విజయలక్ష్మి, లక్ష్మి, మునీశ్వరమ్మ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలపై కళాజాత



అగ్ని న్యూస్, : సైబర్ క్రైమ్ ని అరికట్టండి ఆన్లైన్ మోసాలు తరిమికొట్టండి అంటూ మండల కేంద్రంలో వైవిఆర్ రూరల్ పబ్లిసిటీ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కు చెందిన వై వెంకటేశ్వరరావు రామదాసు మ్యాజిక్ షో ను శనివారం నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఏరియాలోని, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు విద్యార్థినికి.. సైబర్ క్రైమ్స్ ఆన్లైన్ మోసాల గురించి.. అవగాన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోను చేస్తూ బ్యాంకు మేనేజర్ ఫోన్ చేసాం.. మీ ఆధార్ నెంబర్ చెప్పండి..మీ ఓటీపీ నెంబర్ చెప్పండి. అని అడుగుతూ ఉంటారని అటువంటి వారికి ఓటీపీ చెపితే.. మీ ఖాతాలో డబ్బులు అన్ని ఖాళీ అయిపోతుంది.. అటువంటి అపరిచితులకు దూరంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు దగ్గర వేలి ముద్రలు డబ్బులు తీసుకోవద్దని ఒకసారి వేలి ముద్ర వేసి వేలి ముద్ర పడలేదని మళ్లీమళ్లీ వేస్తుంటారనీ సూచించారు. ఈ విధంగా వేలి ముద్రలు వేస్తే మన డబ్బులు పోయే ప్రమాదం ఉంది అందుకే మనమే మన విలువైనటువంటి.. మన ఆధార్ నెంబర్ను ఫోన్లో వచ్చే ఓటిపిలను ఎవరికి పడితే వారికి చెప్పొద్దని సూచించారు.ఏటీఎం దగ్గర డబ్బులు తీసుకునేటప్పుడు గుర్తుతెలియని వ్యక్తులకు మీ ఏటీఎం కార్డు ఇవ్వడం, మీ పిన్ నెంబర్ చెప్పడం చేస్తే మీ విలువైనటువంటి డబ్బుని వృధాగా పోగొట్టుకునే ప్రమాదం ఉన్నది అంటూ కళాబృందం మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ పెద్దారవీడు బ్రాంచ్ మేనేజర్ చెరుకూరి శివ కుమార్.. ఫీల్డ్ ఆఫీసర్. ఆర్ వి కె ఎస్ ప్రసాద్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా నడిపితే కఠిన చర్యలు - సీఐ ఆవుల వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే తప్పక కేసులు నమోదు చేస్తామని మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు.శనివారం ఆయన మార్కాపురం తో పాటు వివిధ ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహనదారులను ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకపోయినా ఫైన్ వేస్తామని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల సంక్షేమం కోసమే హెల్మెట్ పెట్టుకోవాలని ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కాపాడేది హెల్మెట్ అన్నారు . ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే సిజ్ చేసి కేసు నమోదు చేస్తా మన్నారు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రవరాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సహకరించాలని సూచించారు. మైనర్లు ఎవరైనా బండి నడిపి ప్రమాదానికి కారణమైతే వాహనం యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ, రూరల్ ఎస్ఐ లు అబ్దుల్ రహిమాన్, వెంకటేశ్వర నాయక్ లు ఉన్నారు.

## ముస్లింలతో ఆత్మీయ సమావేశంలో కుందూరు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో శనివారం ముస్లింలతో గిద్దలూరు నియోజకవర్గ నూతన సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అదేవిధంగా దేశ చరిత్రలోనే ముస్లింలకు నాలుగు శాతం అందించిన ఘనత ఒక రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని ఆయన తెలిపారు. గిద్దలూరులో ముస్లింలు అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని రానున్న కాలంలో ముస్లింల అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు మరిన్ని రావాలంటే మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమని తెలిపారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ సందర్శించిన డియస్పి



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ ను దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్  శనివారం పరిశించారు.పోలీస్ స్టేషన్ ని విజిట్ చేసి పలు కేసులకు సంబంధించిన విషయాలను తెలుసుకొని రాబోయే ఎలక్షన్ లో సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాధవరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని శ్రీ వివేకానంద జూనియర్, డిగ్రీ కాలేజీ ఆవరణలో 1989 - 90 వ సంవత్సరంలో పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే, కళాశాల కరస్పాండెంట్ పిడతల సాయి కల్పనా రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరై అప్పటి విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ  శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీచర్ సుజాత ఆమె భర్త రమణారెడ్డి కి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడతల సాయి కల్పనా రెడ్డి మాట్లాడుతూ ఇలా పూర్వవిద్యార్థులు మన కళాశాలలో మళ్లీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.



# ఎస్ పి ని కలిసిన జడ్ పి చైర్మెన్

అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డిని శనివారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ,దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లా పరిస్థితులపై చర్చించారు.




## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



అగ్ని న్యూస్, మార్కాపురం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి ని శనివారం అరెస్టు చేసినట్లు మార్కాపురం గ్రామీణఎస్సై వెంకటేశ్వర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కోలభీమినీపాడు గ్రామంలో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న రాఘవేంద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 మద్యం బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేపడితే సహించేది లేదని హెచ్చరించారు.



## వరి వామి దగ్ధం - రూ.30 వేల ఆస్థి నష్టం

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మండలం నికరంపల్లిలో ప్రమాద వశాత్తూ అగ్ని ప్రమాదం జరిగి గడ్డి వామి దగ్ధం అయింది. గ్రామానికి చెందిన ఆనేకాళ్ల చిన్న వెంకటరెడ్డి అనే రైతుకు చెందిన రెండు వరిగడ్డి వాములు దగ్ధం కాగా,రూ. 30 వేల ఆస్తి నష్టం సంభవించింది.

## ఎమ్మెల్యే అన్నాను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీడీఓ



అగ్ని న్యూస్,మార్కాపురం: గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ను ఎంపీడీఓ తోట చందన శనివారం మార్కాపురం లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఎంపీడీఓతో పలు సమస్యలపై చర్చించారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)